ప్రియంబుల్ :

**విషయము :** – ఫీర్జాదీగూడ, మేడిపల్లి, పర్వతాపూర్ గ్రామ పంచాయతీలను కలిపి ఫీర్జాదీగూడ మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడమైనందున మరియు గత గ్రామ పంచాయతీలలో వివిధ రేట్లు అవలంభిస్తున్నందున, మున్సిపాలిటీ మొత్తము ఒకే విధమైన పేరు మార్పిడి రుసుము నిర్ణయించుటకు మరియు స్టేషనరీ మెటీరియల్స్, ప్రింటింగ్ మెటీరియల్స్ కొనుగోలు చేయుటకు పరిపాలన ఆమోదము పొందుట –గురించి.

–0–

**1.** పై విషయమును అనుసరించి గౌ॥ ప్రత్యేక అధికారి గారికి సమర్పించునది ఏమనగా ఫిర్జాదీగూడ, మేడిపల్లి, పర్వతాపూర్ గ్రామ పంచాయతీలను కలిపి ఫిర్జాదీగూడ మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ ఎంఎస్ నెం.103 ఎంఎ&యుడి-సి1 డిపార్ట్మెంట్ తేది : 11-04-2016 ద్వారా జారీ చేసినందున ఫిర్జాదీగూడ మున్సిపాలిటీగా మనుగడలో వచ్చి యున్నది. గత ఫీర్జాదీగూడ, మేడిపల్లి, పర్వతాపూర్ గ్రామ పంచాయతీలలో ఈ క్రింది విధముగా పేరు మార్పిడి రుసుము వసూలు చేయుచున్నారు.

| | | | |
|---|---|---|---|
| ఫీర్జాదీగూడ | – | ఆస్తి విలువలో | 0.5% |
| మేడిపల్లి | – | ఆస్తి విలువలో | 0.5% |
| పర్వతాపూర్ | – | ఆస్తి విలువలో | 1.0% |

ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో పేరు మార్పిడి రుసుము ఏకరీతిన ఉండవలసిన అవశ్యత దృష్ట్యా ఫీర్జాదీగూడ మున్సిపాలిటీ పరిధిలో పేరు మార్పిడి రుసుము ఆస్తి విలువలో 0.5%గా నిర్ణయించుటకు పరిపాలన ఆమోదము పొందుట గురించి ప్రవేశపెట్టనైనది, మరియు

**2.** కార్యాలయములో అవసమగు స్టేషనరీ మెటీరియల్స్ కొనుగోలు చేయవలసియున్నందున ఇట్టి స్టేషనరీ మెటీరియల్స్ అత్యవసరమైనందున టెండర్ పద్ధతి ద్వారా లేక కొటేషన్ పద్ధతి ద్వారా కొనుగోలు చేయుటకు మొత్తం రూ.2,00,000/-లకు పరిపాలన ఆమోదము పొందుట గురించి ప్రవేశపెట్టనైనది, మరియు

**3.** కార్యాలయములో అవసమగు ప్రింటింగ్ మెటీరియల్స్ కొనుగోలు చేయ వలసి యున్నందున ఇట్టి ప్రింటింగ్ మెటీరియల్స్ అత్యవసరమైనందున టెండర్ పద్ధతి ద్వారా లేక కొటేషన్ పద్ధతి ద్వారా ప్రింటింగ్ చేయుటకు మొత్తం రూ.3,00,000/-లకు పరిపాలన ఆమోదము పొందుట గురించి ప్రవేశపెట్టనైనది.

కావున ఇట్టి మూడు అంశాలను పరిపాలన ఆమోదము పొందుటకు శ్రీయుత ప్రత్యేక అధికారి గారి ముందు సమర్పించనైనది.

OU | R.O./MGR | Comm. | S.O.

Scanned by CamScanner